# 2015-16 చివరి ప్రత్తి పంట సలహాలు.

ప్రత్తి పంట చిట్ట  చివరి దశలో (మధ్య దక్షిణ )  బారతదేశంలో  ఉంది.

1) కనిసం చెట్టుకు 10 పచ్చికాయలు ఉన్నట్ల అయితే  20-50 కాయలలో కాయనష్ట తీవ్రత 20% మించితే గులాబి రంగు పురుగుకై  ఒక ఫైరత్రాయిడు మందులతో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి . దిని వలన రాబోయే పంట నష్టము  నివారించబడుతుంది. పూర్తిగా పగలిన కాయలు వేరిన తరువాత మాత్రమే పురుగు మందులను పిచికారి చెయాలి లేనిచో మందుల అవశేషాలు  ప్రత్తిలోకి వస్తాయి. ప్రత్తి పంటను గరిష్టంగా జనవరి మాసంలోనె అంతంచెయాలి.
2) పంట కాలావదిని ఎరవులు / నిటి తడుల ద్వార పొడిగించరాదు దీని వలన గులాబి రంగు కాయ తొలుచు పురుగు ఉద్రితి  పెరిగి పంట నష్టం పెరుగుతుంది . పిలక పంట వేసవి ప్రత్తిని సాగు చేయక పొవడమె మంచిది దీని వలన గులాబి రంగు / కాయతొలుచు పురుగుల ఉద్రితి నిరోధక శక్తి నియంత్రణలో ఉంటాయి.
3) ఉదయం 10  గంటల  తరువాత మాత్రమే ప్రత్తిని పూర్తిగా పగలిన కాయలనుండి వేరు పరచవలెను, స్వచ్చమైన ప్రత్తికి మార్కెట్లో చక్కటి గ్రేడ్ ధర పలుకుతుంది. ప్రత్తిని మంచి గుడ్డ సంచులలో వేరి బద్రపర్చుకోనవలెను. తొలి తిత ప్రత్తిలో  తెమ ఎక్కువగా ఉంటుది కనుక ఎండాపోసి  పొడిగా  మార్కెట్ చేసుకొనవలెను అలాగే రెండవ తితకు  అత్యదిక ధర, చివరి తితకు  అత్యల్ప ధర పలుకుతుంది కనుక పొడిగా వుంచి మార్కెట్ చేసుకొనవలెను, రైతులు కనీస మద్దతు ధర క్రింద అమ్మకూడదు  రైతులు రెగ్యులేటేడ్ మార్కెట్ లో అమ్మిన క్వింటలుకు 500-700 /- అధికంగా పొందుతారు, ఊరిలోకొనేవారు టారన్స్ పోర్ట్ / కమిషను తపాలా బారంను తగ్గించుకొంటారు.
4) పంట మార్పిడి తప్పని సరిగా పాటించాలి దిని వలన కలుపు రోగాలు పురుగుల జీవన చక్రాని నియంత్రించి ఉద్రితిని తగ్గించుకొవచ్చును.
5) గులాబి రంగు పురుగు లార్వా /కొసస్థ దశలు ప్రత్తిలో ఉంటాయి కనుక గోదములో వీటిని నష్టపరచాలి.
6) ప్రత్తి అవశేషాలను విలైనంత త్వరగా తీసి నష్టపరచాలి లేక కంపొస్టూ చెసుకొనవలెను.  పంట చెరుకుగా నిలువ చేసుకోనరాదు దీనిలో పురుగులు ఉంటాయి. కాల్చి బూడిద చేసిన పర్యావరణానికి నష్టం జరుగుతుంది.